DIGITAL EDITION

నక్షత్ర
అక్షరాలా వెలుగు

27-9-23 బుధ వారం

# గణేష్ నిమజ్జనం ప్రశాతంగానిర్వహించాలి

## సిరోలు యస్ఐ.రమాదేవి,కురవి యస్ఐ. గోపి






మహబూబాబాద్ నక్షత్ర ప్రతినిధి నిలుగొండరాజు,సిరోలు,కురవి మండలాలలో పరిదిలోని గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరిరోజు గణపతి నిమజ్జనం ఉత్సవకమిటిలు ప్రజలు భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా నిర్వహించాలని. సిరోలు యస్.ఐ.రమాదేవి,కురవి యస్ఐ.గోపి సూచించారు.గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిమజ్జనం రోజు ఉత్సవకమిటిలు విధిగా పాటించవలసిన నియమాలు.

సౌండ్ సిస్టం వినియోగించినటువంటి వారిపై కేసు నమోదు చేసి సౌండ్ సిస్టం సీజ్ చేసి కోర్టుకు అప్పగించడం జరుగుతుందన్నారు. ఎవరైనా నిమర్జనం ఉత్సవాలలో సౌండ్ సిస్టం వాడినా, మద్యం సేవించి ఉత్సవాల్లో పాల్గొన్నా, మహిళల పట్ల అమర్యాదగా ప్రవర్తించినా వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హేచ్చరించారు.నిమజ్జన సమయంలో సాధారణ ప్రజలకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూసుకోవాలన్నారు. మీ యొక్క విగ్రహాలను వీలైనంత తొందరగా నిమజ్జనం కొరకు చెరువు వద్దకు తీసుకొని వెళ్ళలని ఉత్సవకమిటిలకు సూచించారు.నిమజ్జనం ఉత్సవాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే కు 100 సమాచారం అందజేయలని. కావున ప్రజలందరూ గణపతి నిమజ్జనం ఉత్సవాలను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తిశ్రద్ధలతో ప్రశాంతంమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని యస్.ఐ లు తేలిపారు.

## ఏఐసీసీ రాష్ట్ర ఇంచార్జి ని కలిసిన భూపాల్ నాయక్.



ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఇంచార్జి మాణిక్ రావు ఠాకిరే ను డోర్నకల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బాధ్యులు టికెట్ ఆశిస్తున్న ననావత్ భూపాల్ నాయక్.మర్యాద పూర్వకంగా.కలఇసి పుష్పగుచ్చం అందించారు. తనకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తే గెలిచి కాంగ్రెస్ పార్టిని గేలిపిస్తానని ఆశాభావం భూపాల్ నాయక్... వ్యక్తం చేశారు. .ఈకార్యక్రమములో రంగన్న గౌడ్ తదితరులు పాల్గోన్నారు

# జర్నలిస్ట్‌కు ఆర్ధికసహాయం

## రూ.పదివేలు అందించిన టియుడబ్ల్యూజే(ఐజేయు)జిల్లాఅద్యక్షులు సిహెచ్. శ్రీనివాస్.



మహబూబాబాద్ నక్షత్ర ప్రతినిధి నిలుగొండరాజు;కురవి మండలానికి చెందిన నిరుపేద జర్నలిస్ట్ రోషయ్య కూతురు జన్యుపరమైన అనారోగ్య సమస్యతో ఇబ్బందిపడుతుంది. వైద్యపరీక్షలు చేయించడానికి కూడా వేలాది రూపాయలు ఖర్చు అయ్యే పరిస్థితి ఉండడంతో తన ఆర్థిక ఇబ్బందులను రోషయ్య కురవి మండల టియుడబ్ల్యూజే(ఐజేయు) బాద్యుల దృష్టికి తీసుకవచ్చారు.రోషయ్య కుటుంబ పరిస్థితిని ఆర్థికంగా ఆదుకోవాల్సిన అవసరాన్ని కురవి మండల యూనియన్ బాద్యులు టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లాఅద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ కువివరించారు.టియుడబ్ల్యూజే(ఐజేయు) యూనియన్ పక్షాన స్పందించి.దాతల సహకారంతో రూ.10వేల రూపాయలు సేకరించి అట్టి నగదును మంగళవారం జర్నలిస్ట్ రోషయ్యకు యూనియన్ జిల్లాఅద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ అందజేశారు. రూ.10వేలతో వైద్యపరీక్షలు నిర్వహించుకోవాలని ఈ..సందర్భంగా జిల్లా అద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ రోషయ్యకు దైర్యం చెప్పారు.ఇటీవల కాలంలోనే కొప్పుల శ్రీనివాస్ అనే జర్నలిస్ట్ ప్రాణపాయస్థితిలో ఉంటే తక్షణమే స్పందించిన టియుడబ్ల్యూజే(ఐజేయు) యూనియన్ కేవలం ఎనిమిదిగంటల సమయంలోనే దాతలనుండి విరాళాలు సేకరించి రూ.1.60లక్షలు(ఒకలక్ష అరవైవేల రూపాయలు) అందించి ప్రాణాలు కాపాడిన విషయం తెలిసిందే.. యూనియన్ పిలుపుకు స్పందించి,మానవత్వంతో స్పందిస్తున్న దాతలకు ఈ..సందర్భంగా జిల్లాఅద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ శిరస్సువంచి వందనాలు తెలిపారు. టియుడబ్ల్యూజే(ఐజేయు) కురవి మండల అద్యక్షులు గుంటి సురేష్ పర్యవేక్షణలో జరిగిన ఈ..కార్యక్రమంలో లియూనియన్ జిల్లా కమిటీ సభ్యులు పూర్ణచందర్, మండల ప్రధానకార్యదర్శి ప్రమోద్ తో పాటు యూనియన్ మండల బాద్యులు భరతపురపు వీరన్న, నిలుగొండ రాజు, నద్దునూరి మహేష్, ఆమెడ నాగరాజు, అంగడి నర్సయ్య, గడీల రంజిత్, కాకి వెంకట్ రెడ్డి, పర్శబోయిన మహేష్, నవీన్‌లి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై రాస్తారోకో..

కురవి: తమ న్యాయమైన సమస్యల పరిష్కారం



కోసం మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ముట్టడికి వెళ్తున్న అంగన్వాడీలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీస్ స్టేషన్ ఎదురుగా జాతీయ రహదారిపై అంగన్వాడీలు బైటాయించి సుమారు గంటపాటు రాస్తారోకో నిర్వహించా రు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మహబూబాబాద్ రూరల్ సీఐ రమేష్,ఎస్సై గోపి సర్దిచెప్పడంతో అంగన్వాడీలు ఆందోళన విరమించారు. . రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నల్లపు సుధాకర్ మాట్లాడుతూ.. అంగన్వాడీలకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలతో కలిసి స్థానిక